ఋణ విమోచన శ్రీ లక్ష్మీ నృసింహ స్తోత్రమ్

(భావార్థముతో)

https://madhirafamily.wordpress.com/

శ్రీరస్తు

శుభమస్తు



అవిఘ్నమస్తు

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://kirontypeinstitute985233150.wordpress.com/

ఇది కర్మ యొక్క ఋణాన్ని వదిలించుకోవడానికి నారసింహ స్వామికి చేసే ప్రార్థన. మోక్షం సాధించాలంటే కర్మ తొలగించబడాలి

(1వ శ్లోకం ఆవిర్భావం - 2,3 శ్లోకాలు ధ్యాన స్వరూపాలు - 4,5,6,7,8 శ్లోకాలు ఋణ విమోచన శ్లోకాలు - 9వ శ్లోకం ఫలశ్రుతి)

(నియమం – ప్రదోష వేళలో చదవాలి)

ఋణ విమోచన శ్రీ లక్ష్మీ నృసింహ స్తోత్రమ్

01. దేవతా కార్య సిద్ధ్యర్థం సభా స్తంభ సముద్భవమ్।

(దేవతా కార్యం కోసం స్తంభం నుంచి ఆవిర్భవించిన స్వామీ)

శ్రీ నృసింహం మహావీరం నమామి ఋణ ముక్తయే॥

(నృసింహ స్వామీ నా ఋణాల నుంచి నన్ను విముక్తుణ్ణి చేయి)

(ఋణాలు 5 రకాలు – భూత, ఋషి, మనుష్య, పితృ, దైవ ఋణాలు)

దేవతల కార్యములను సిద్ధింపజేయడానికి, ఒక స్తంభం నుండి ఆవిర్భవించిని మహా యోధుడైన శ్రీ నృసింహుని నా ఋణ బాధలను తొలగింపజేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

02. లక్ష్మ్యాలింగిత వామాంగం భక్తానాం వరదాయకమ్।

(ఎడమ తొడ మీద ఆలింగనము చేసుకున్నట్లు లక్ష్మీ దేవిని కూర్చోబెట్టుకుని భక్తులకు వరప్రదానం చేయు (ప్రహ్లాదుడు నృసింహ స్వామి మీద కవచం చేసారు. – ఆ కవచం లో మాట – స్వామినీ అమ్మవారిని కలిపి ప్రార్థించటం)

శ్రీ నృసింహం మహావీరం నమామి ఋణ ముక్తయే॥

(నృసింహ స్వామీ నా ఋణాల నుంచి నన్ను విముక్తుణ్ణి చేయి)

వామ భాగములో శ్రీ లక్ష్మీదేవిని ఆలింగనం చేసుకుని భక్తులను కరుణించి పాలించే మహా యోధుడైన శ్రీ నృషింహుని నా ఋణ బాధలను తొలగింపజేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

03. ఆంత్ర మాలాధరం శంఖచక్రాబ్జాయుధ ధారిణం

(ఆంత్ర మాల (ప్రేగుల దండ) ధరించి శంఖ చక్రాలు ధరించి వున్న)

శ్రీ నృసింహం మహావీరం నమామి ఋణ ముక్తయే॥

(నృసింహ స్వామీ నా ఋణాల నుంచి నన్ను విముక్తుణ్ణి చేయి)

మనలోని కామ క్రోధ లోభ మోహ మద మాత్సర్యములనే అంతః శత్రువులను మాలగా ధరించి, తన భక్తులను కరుణించి పాలించే శంఖ చక్రాలను ధరించి మహా యోధుడైన శ్రీ నృషింహుని నా ఋణ బాధలను తొలగింప జేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

04. స్మరణాత్ సర్వ పాపఘ్నం కద్రూజ విషనాశనమ్।

(స్మరించినంత మాత్రంచేత పాపాలను నాశనం చేసి. కద్రూజ(తక్షకుడు) విషమును కూడా నాశనము చేయు) – (**భూత ఋణం**)

శ్రీ నృసింహం మహావీరం నమామి ఋణ ముక్తయే॥

(నృసింహ స్వామీ నా ఋణాల నుంచి నన్ను విముక్తుణ్ణి చేయి)

తన నామ స్మరణ మాత్రముచే అన్ని పాపములను నశింపచేసి, విషనాగుల భయంకర విషమును హరింపచేసి, తన భక్తులను కరుణించి పాలించే మహా యోధుడైన శ్రీ నృసింహుని నా ఋణ బాధలను తొలగింప జేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

05. సింహనాదేన మహతా దిగ్దంతి భయ నాశనమ్।

(స్వామీ సింహ నాదంతో నా భయాన్ని పోగొట్టు) – (**ఋషి ఋణం**)

శ్రీ నృసింహం మహావీరం నమామి ఋణ ముక్తయే॥

(నృసింహ స్వామీ నా ఋణాల నుంచి నన్ను విముక్తుణ్ణి చేయి)

భయంకరమైన సింహనాదమును చేస్తూ, ఏనుగుల భయమును నివారిస్తూ, అన్ని దిక్కులనుండి భక్తలను రక్షిస్తూ, తన భక్తలను కరుణించి పాలించే మహా యోధుడైన శ్రీ నృసింహుని నా ఋణ బాధలను తొలగింప జేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

06. ప్రహ్లాద వరదం శ్రీశం దైత్యేశ్వర విదారిణమ్।

(ప్రహ్లాదుని కాపాడిన విధంగా లక్ష్మీవల్లభా(శ్రీశం)! స్వామీ రాక్షసుల వంటి శత్రువుల నుంచి విముక్తుడ్ని గావించు) – (**మనుష్య ఋణం**)

శ్రీ నృసింహం మహావీరం నమామి ఋణ ముక్తయే॥

(నృసింహ స్వామీ నా ఋణాల నుంచి నన్ను విముక్తుణ్ణి చేయి)

ప్రహ్లాదుని కరుణించి పాలించి, లక్ష్మీ మనోహరునిగా, రాక్షస రాజ్యమును నిర్మూలించి, తన భక్తులను కరుణించి పాలించే మహా యోధుడైన శ్రీ నృసింహుని నా ఋణ బాధలను తొలగింపజేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను)

07. క్రూరగ్రహైః పీడితానాం భక్తానా మభయప్రదమ్।

(క్రూర గ్రహాల (నవ గ్రహాలు, శరీరం లేని జీవులు) వల్ల పీడింప బడుతున్న భక్తులకు అభయము నొసగు.) – (**పితృ ఋణం**)

శ్రీ నృసింహం మహావీరం నమామి ఋణ ముక్తయే॥

(నృసింహ స్వామీ నా ఋణాల నుంచి నన్ను విముక్తుణ్ణి చేయి)

క్రూర గ్రహములచే బాధింపబడుతున్న తన భక్తుల భయమును నివారిస్తూ, తన భక్తులను కరుణించి పాలించే మహా యోధుడైన శ్రీ నృసింహుని నా ఋణ బాధలను తొలగింప జేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

08. వేదవేదాంత యజ్ఞేశం బ్రహ్మారుద్రాది వందితమ్।

(వేద వేదాంతాలకు యజ్ఞపురుషుడవు, బ్రహ్మారుద్రాదులచే పూజింపబడు వాడవు అగు) - (**దైవ ఋణం**)

శ్రీ నృసింహం మహావీరం నమామి ఋణ ముక్తయే॥

(నృసింహ స్వామీ నా ఋణాల నుంచి నన్ను విముక్తుణ్ణి చేయి)

వేదములు స్తుతించే నాథుడై, వేదాంత స్వరూపమై, బ్రహ్మ రుద్రాదులచే పూజింపబడుతూ తన భక్తులను కరుణించి పాలించే మహా యోధుడైన శ్రీ నృసింహుని నా ఋణ బాధలను తొలగింప జేయవలసినదిగా ప్రార్థిస్తున్నాను.

09. య ఇదం పఠతే నిత్యం ఋణమోచన సంజ్ఞితమ్।

అనృణీ జాయతే సత్యో ధనం శీఘ్రమవాప్నుయాత్॥

(ఈ స్తోత్రాన్ని ప్రతిరోజు చదివితే వాళ్ళు ఋణ బాధలనుంచి విముక్తి పొంది శీఘ్రమే ధనమును పొందుతారు)

ఋణ బాధలను తొలగించుకునే నిమిత్తమై నిత్యం ఈ స్తోత్రమును పఠించినవారు, సత్వరమే ఋణ బాధలు తొలగింపబడి ఐశ్వర్యవంతులవుతారు.

// ఇతి శ్రీ నృసింహ పురాణాంతర్గత ఋణ విమోచన శ్రీ నృసింహ స్తోత్రం సంపూర్ణమ్ //

కిరణ్ టైప్ ఇన్స్టిట్యూట్



(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.-944 044 9650, 994 994 1430)